జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
ఆదివారం 18-5-2025


కరీంనగర్ : యాసంగి ధాన్యం కొనుగోలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా సన్నరకాల బోనస్ ఇప్పటికీ ప్రభుత్వం చెల్లించలేదు. ఈ సీజన్‌లో కొనుగోలు చేసిన సన్న, దొడ్డు ధాన్యానికి చెందిన డబ్బుల్లో 83 శాతం ఇప్పటికే చెల్లించింది. సన్న ధాన్యంపై క్వింటాలుకు 500 రూపాయల చొప్పున ఇస్తానన్న బోనస్ సొమ్ము మాత్రం ఇప్పటికీ చెల్లించ లేదు. జిల్లాలో వరి కోతలు పూర్తికావస్తున్నాయి. ఇప్పటికే 86 గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను మూసేశారు. అయినా సన్నధాన్యం పండించిన రైతులకు మాత్రం చెల్లించాల్సిన 13.85 కోట్ల రూపాయలు ఇంకా బకాయిగానే ఉంచారు. జిల్లాలో ఈ సంవత్సరం 325 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా 40,696 మంది రైతులకు చెందిన 2,58,195 మెట్రిక్ టన్నుల వరిధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో 2,30,499 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం కాగా 27,695 మెట్రిక్ టన్నుల ధాన్యం సన్నరకానికి చెందినది ఉన్నది. ఈ సన్నరకం ధాన్యంపై ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయల చొప్పున ఒక మెట్రిక్ టన్ను ధాన్యంపై 5 వేల రూపాయలు బోనస్‌గా చెల్లించాల్సి ఉన్నది.

మిగతా 4లో...

# సన్న వడ్లకు బోనస్ ఎప్పుడు?



## కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో
# శాంతి చర్చలు జరపాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను పారదర్శకంగా అమలు చేయాలి

తెలంగాణ ప్రజా ఫ్రంట్‌రాష్ట్ర కో కన్వీనర్ బి.రమాదేవి

పెద్దపల్లి లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2 వ మహాసభలు




5 లో..

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 17:

కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను పారదర్శకంగా అమలు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్‌రాష్ట్ర కో కన్వీనర్ బి.రమాదేవి డిమాండ్ చేశారు. శనివారంపెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ప్రజా ఫ్రంట్, పెద్దపల్లి జిల్లా 2 వ మహాసభలు జరిగాయి.

# రైల్వే గూడ్స్ పార్సిల్ సర్వీసును కొనసాగించాలి

-ఎన్నో సంవత్సరాలుగా నుంచి ఉపాధి పొందుతున్నాం

-దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కి వినతిపత్రం అందజేత

- పెద్దపల్లి రైల్వే హమాలీ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగ సంపత్ యాదవ్



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి) మే 17 :
పెద్దపల్లి రైల్వే స్టేషన్ నుండి సుదూర ప్రాంతాలకు ప్యాసింజర్ రైళ్లలో ఎగుమతి దిగుమతి రవాణా చేసే మోటార్ సైకిల్, స్వీట్లు, కూలర్ మెటీరియల్, చేపలు, రొయ్యలు, మొదలగునవి భద్రత లేదనే సాకుతో గూడ్స్ పార్సెల్ రవాణా సర్వీస్ నిలిపివేయగా పెద్దపల్లి రైల్వే స్టేషన్లో గూడ్స్ పార్సిల్ సర్వీస్ ను యధావిధిగా కొనసాగించి గూడ్స్ షెడ్ హమాలి కార్మికులను ఆదుకోవాలని రైల్వే అమాలి కోపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగా సంపత్ యాదవ్ శనివారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని కలిసి గూడ్స్ షెడ్ హమలి కార్మికుల పలు సమస్యలపై మెమోరాండం అందజేశారు.

3లో...

## జిల్లా ఎస్పిని మర్యాద పూర్వకంగా కలిసిన మహమ్మద్ అజరుద్దీన్



**కోరుట్ల మే 17 ప్రజాజ్యోతి ప్రతినిధిః** కోరుట్ల పట్టణానికి చెందిన ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత, సామాజికవేత్త మహమ్మద్ అజరుద్దీన్ శనివారం జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు.

## రెస్టారెంట్, బేకరీ, టిఫిన్ సెంటర్లలో తనిఖీలు, జరిమానాలు

**కోరుట్ల మే 17 ప్రజాజ్యోతి ప్రతినిధిః**కోరుట్ల మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు, బేకరీలు, టిఫిన్ సెంటర్లలో నిల్వ ఉంచిన పదార్థాలు, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పురపాలక అధికారులు తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు, బేకరీలు, టిఫిన్ సెంటర్లలో అకస్మిక తనిఖీలు నిర్వహించి, వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ నిలువ ఉంచిన పదార్థాలను స్వాధీన పరుచుకొని సుమారుగా 23,000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేదించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. లేనిచో ఎస్ డబ్ల్యూఎం - 2019 చట్టం ప్రకారం జరిమానాలు విధించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, బాలే అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది రాజు, జవాన్ రమేష్, రాజేష్ పాల్గొన్నారు.





## 'హిందూ మహాసభ' పోస్టర్ ఆవిష్కరణ

**కోరుట్ల మే 17 ప్రజాజ్యోతి ప్రతినిధిః**

విశ్వహిందూ ధర్మ పరిరక్షణ.సమితి ఆధ్వర్యంలో ఈ నెల 22,వ తేది సాయంత్రం 04 గంటలకు కొండగట్టులోని శ్లోక ఫంక్షన్ హాల్ లో రమేష్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించబోయే హిందూ మహాసభను విజయవంతం చెయ్యడానికి ప్రతీ హిందూ బంధువు కదలి రావాలని హిందూ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ భవనము శనివారం 'హిందూ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లడుతూ 'హిందూ మహాసభ' కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా సామాజిక సమరత ప్రాంత ప్రచారకులు అప్పాల ప్రసాద్ జీ, శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామి, బైలూర్ యోగేశ్వర్ ప్రభు జీ, శ్రీశ్రీశ్రీ సద్గురు మహదేవ్ స్వామీజీ (గుడిమెట్టు స్వామి), అమోఘ్ దేశపతి తదితరులు పాల్గొంటారని తెలిపారు. హిందో బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల జగన్, వోడ్నాల రామారావు, గట్ల శివ కుమార్, చెట్పల్లి శంకర్, గట్ల ప్రకాష్, చింత సూర్య నారాయణ, కొండబత్తిని అమర్ నాథ్, విఘ్నేష్, సంపత్, విజయ్, సురేష్, అనిల్, రంజిత్, శశి, సాగర్, ప్రదీప్, ప్రవీణ్, జగదీష్, రాజేశ్వర్ రావు, కొత్త గణేష్, లింగ ఉదయ్ తదితర హిందూ బంధువులు పాల్గొన్నారు.



# కమనీయంగా హనుమాన్ శోభాయాత్ర

### భారీ శ్రీరాముని, హనుమాన్ విగ్రహాలతో ఊరేగింపు

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న పట్టణ ప్రజలు





**జమ్మికుంట, మే17( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పట్టణంలో శ్రీ రామ హనుమాన్ శోభాయాత్ర ను సాయంత్రం కమనీయంగా వైభోపేతంగా నిర్వహించారు. భారీ శ్రీ రాముని, హనుమాన్ విగ్రహాలతో ఊరేగిస్తూ ర్యాలీ నిర్వహించారు. జమ్మికుంట లోని అన్ని చౌరస్తాలలో, రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన హనుమాన్ జండాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.. ఈ శోభయాత్రని మోతుకులగూడెం చౌరస్తా నుండి బొమ్మల గుడి శివాలయం వరకు నిర్వహించారు.. ప్రత్యేకంగా అలంకరించిన రెండు ట్రాక్టర్ వాహనాలపై శ్రీ రాముని, హనుమాన్ భారీ విగ్రహాలు ఏర్పాటు చేశారు. మహిళలు బోనాలతో అలంకరించుకొని స్వామివారి ముందు డ్యాన్సులు చేస్తూ స్వాగతం పలికారు డప్పు కళాకారులు డప్పు విన్యాసాలతో కోలాట మహిళా బృందాలు కోలాటపాటలతో నృత్యాలు చేయగా యువకులు భక్తులు హనుమాన్ భక్తి గీతాలకు జెండాలతో డ్యాన్స్ చేస్తూ అలరించారు.. సుమారు రెండు కిలోమీటర్ల దూరం జరిగిన శోభాయాత్రలో హాజరైన భక్తులు శ్రీరామ జయరామ జయ జయ రామ నామాలతో పట్టణం మార్మోగింది శోభయాత్రకు హాజరైన భక్తులతో రోడ్డు కిక్కిరిసిపోయింది.. మహిళలు పెద్ద ఎత్తున హాజరై స్వామివార్లకు పూలు పండ్లు కొబ్బరికాయలు సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్ళించడం ద్వారా శోభయాత్ర ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా కొనసాగింది.. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సభ్యులు, వర్తక సంఘం సభ్యులు, పట్టణంలోని భక్తులు, మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు..



## సమతా గ్రంథాలయాన్ని సందర్శించిన యుపిఎస్ దుర్గయ్యపల్లె హెచ్ఎం





**ఎన్టిపిసి, (ప్రజా జ్యోతి), మే 17:**
పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు ప్రారంభించిన సమతా గ్రంథాలయాన్ని శనివారం నాడు యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక తమ పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలతో సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పుస్తకాలను వీక్షించి పుస్తక పఠనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమతా గ్రంథాలయంలో బాలలకోసం నీతి కథల పుస్తకాలు, టేబుల్స్, ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పుస్తకాలు, మహనీయుల జీవిత చరిత్రలకు సంబంధించిన పుస్తకాలు, భారత రాజ్యాంగం మొదలైన పుస్తకాలు ఉన్నాయి .చాలా సంతోషమనిపించింది, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల- నగేష్ లు చేస్తున్న సేవలకు అభినందనలు. గ్రంథాలయాల్లో ఎక్కువ సమయం గడిపిన వారు సమాజంలో ఉన్నత స్థానం చేరే అవకాశం ఉంది. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రోజులో సుమారు 18 గంటలు గ్రంథాలయంలో గడిపి ప్రపంచ మేధావిగా గుర్తించబడి భారత రాజ్యాంగాన్ని మనకు అందించారు. విద్యార్థులు, యువత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. . ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వారు గ్రంథాలయాలను వాడుకొని పరీక్షల్లో విజయం సాధించాలన్నారు. సమతా గ్రంథాలయానికి మా వంతు కొన్ని పుస్తకాలను డొనేట్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్ దుర్గయ్యపల్లె పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బేబీ రాణి, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించని దేవాదాయ శాఖ

# ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలి



### గోదావరిఖనిలో ప్లకార్డులతో కాంగ్రెస్ శ్రేణుల నిరసన

**గోదావరిఖని,,(ప్రజా జ్యోతి), మే 17 :**
పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పట్ల ప్రోటోకాల్ పాటించని రాష్ట్ర దేవాదాయ శాఖ ఆఫీసర్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం గోదావరిఖనిలో కాంగ్రెస్ శ్రేణులు ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. పట్టణంలోని టి%-%జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం లీడర్లు మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ప్రోటోకాల్ పరిధిలోకి రాడా ? అని ప్రశ్నించారు. దళిత ఎంపి అనే ఆయనను అవమానించేలా దేవాదాయ శాఖ ఆఫీసర్లు వ్యవహరించారని, కనీస సమాచారం ఇవ్వకపోవడమే కాకుండా సరస్వతీ పుష్కరాల సందర్భంగా అధికారికంగా ముద్రించిన ఫ్లెక్సీలలో కూడా ఎంపీ ఫొటో లేకుండా చేశారని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రోటోకాల్ పాటించి ఎంపీ వంశీకృష్ణకు ఆహ్వానం అందించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ కామ విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లీడర్లు రాచకొండ కోటేశ్వర్లు, మల్లేశ్ యాదవ్, తిప్పారపు మధు, నర్సింగ్ దొర, ముచ్చకుర్తి మహేష్, కృష్ణ, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, విజయ్, రౌతు శ్రీకాంత్, టంగుటూరి మహేందర్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు



**జమ్మికుంట, మే17( ప్రజాజ్యోతి ):**
మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని బేసరత్తుగా ముఖ్యమంత్రి కి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు డిమాండ్ చేశారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుంటే చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎక్కడ పేరొస్తుందో అని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ముఖ్యమంత్రిని కించపరిచే విధంగా మాట్లాడారని ఇలాంటి మాటలు మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని అనవసరంగా మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు..

## పల్లె నారాయణ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి బృందం

**కోరుట్ల మే 17 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల మండలంలోని సర్పరాజుపల్లి గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు నేత పల్లె నారాయణ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి బృందం శనివారం పరామర్శించారు. రైతు కూలి సంఘం ఏర్పాట్లతో పాటు జగిత్యాల జైత్రయాత్ర నడిపిన సమయంలో పల్లె నారాయణ కీలక పాత్ర పోషించారని అన్నారు. భూ పోరాటాలు, ఉద్యమాలు దున్నేవాడికే భూమి కావాలని, కూలీలకు వేతనాలు చెల్లించాలని పెట్టి సాకిరి విముక్తి కావాలని 1971 పూర్వం మావోయిస్టు నేతలతో కార్యక్రమాలు నడిపి అనేక నిర్బంధాలు ఎదుర్కొన్నారని వారి సేవలో ఈ ప్రాంతానికి మమేకమైనవవి కొనియాడారు. భార్య కుమారుడు పేద స్థితిలో ఉన్నారని ఆయన కాలేయంకు ఆపరేషన్ అయి రెండు లక్షలు ఖర్చు చేసినట్టు అయినా పల్లె నారాయణ మరణించడంతో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ప్రభుత్వం తరఫున సీఎం ఫండ్ నుండి ఆర్థిక సాయం అందించాలని



ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, సిపిఐ జిల్లా నేతలు వెన్న సురేష్, ఇరుగురాల భూమేశ్వర్, సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చిన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు,.కార్యదర్శులు ఎండి ముక్రం, మునుగోరి హనుమంతు, ఎండి ఉస్మాన్, ఏ.రాధా, చిన్నవేని దశరథం, సాంబార్ మహేష్ తదితరులున్నారు.

# రైల్వే గూడ్స్ పార్సిల్ సర్వీసును కొనసాగించాలి

**-ఎన్నో సంవత్సరాలుగా నుంచి ఉపాధి పొందుతున్నాం**

**-పార్సల్ సర్వీస్ రద్దు చేస్తే హమాలీల కుటుంబాలు రోడ్డున పడుతాయి**

**-గూడ్స్ పార్సెల్ సర్వీస్ కొనసాగించి రైల్వే గుడ్ షెడ్ హమాలీలను ఆదుకోవాలి**

**-దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కి వినతిపత్రం అందజేత**

**- పెద్దపల్లి రైల్వే హమాలీ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగ సంపత్ యాదవ్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,,(ప్రజా జ్యోతి), మే 17 :**
పెద్దపల్లి రైల్వే స్టేషన్ నుండి సుదూర ప్రాంతాలకు ప్యాసింజర్ రైళ్లలో ఎగుమతి దిగుమతి రవాణా చేసే మోటార్ సైకిల్, స్వీట్లు, కూలర్ మెటీరియల్, చేపలు,రొయ్యలు,మొదలగునవి భద్రత లేదనే సాకుతో గూడ్స్ పార్సెల్ రవాణా సర్వీస్ నిలిపివేయగా పెద్దపల్లి రైల్వే స్టేషన్లో గూడ్స్ పార్సిల్ సర్వీస్ ను యధావిధిగా కొనసాగించి గూడ్స్ షెడ్ హమాలి కార్మికులను ఆదుకోవాలని రైల్వే అమాలి కోపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగా సంపత్ యాదవ్ శనివారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని కలిసి గూడ్స్ షేడ్ హమలి కార్మికుల పలు సమస్యలపై మెమోరాండం అందజేశారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో గత 60 సంవత్సరాల క్రితం నుంచి రైళ్లలో పప్పులు, ఉప్పు, ఉల్లిగడ్డలు, చక్కెర మిర్చి, రొయ్యలు,మోటార సైకిల్స్, తడకలు డాలలు మొదలగును వాటిని రైళ్లలో ఎగుమతి దిగుమతి గూడ్స్ పార్సెల్ చేస్తూ తాత తండ్రుల నుంచి నేటి వరకు ఉపాధి పొందుతున్నారని కానీ గత కొద్ది రోజుల క్రితం పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో గూడ్స్ పార్సిల్ రవాణా రద్దు చేసినట్లు ఆలస్యంగా అధికారులు పేర్కొన్నారని గూడ్స్ పార్సిల్ సర్వీసును యధావిధిగా కొనసాగించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రజలు అవసరాల దృష్ట్యా హైదరాబాద్ నాగపూర్ తిరుపతి తదితర ప్రాంతాలకు వస్తువులను పార్సిల్ చేయుటకు పెద్దపల్లి రైల్వే గూడ్స్ పార్సిల్ అనుకూలంగా ఉండేదని, కానీ ఇప్పుడు రామగుండం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని జిల్లా ప్రజల అవసరాల నిమిత్తం గూడ్స్ పార్సిల్ సర్వీసును కొనసాగించాలని నాయకులు, వ్యాపారులు, ప్రయాణికులు ఇప్పటికే పలుమార్లు అధికారులకు విన్నవించారని పేర్కొన్నారు.రైల్వే గూడ్ షేడ్ హమలి కార్మికుల సౌకర్యార్థం రైల్వే వారు విశ్రాంతి భవనం నిర్మించారని కానీ సరైన నీటి సౌకర్యం కల్పించలేదని, త్రాగునీటి సౌకర్యం అసలే లేదని కార్మికుల సైకిల్లు, మోటార్ సైకిల్ లకు రక్షణ లేకపోగా ఎండలోనే ఉంటున్నాయని, హమాలి విశ్రాంతి గది వెనకాల డ్రైనేజీ నీళ్లతో దుర్గంధం వెదజల్లుతూ కార్మికులు భోజనం చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని కావున హమాలీ కార్మికులకు కనీస సౌకర్యాలైన నీరు, త్రాగునీరు, వెహికల్ స్టాండ్, సౌకర్యాలు కల్పించాలని, దుర్గంధం పెద్ద చదువుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హమాలీల విశ్రాంతి భవనం ముందు ఆహ్లాదకరంగా గ్రసరి నాటారని, కానీ సరైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో పందులు కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, చీకటి అయిందంటే మందుబాబుల ఆగడాలు ఎక్కువ అవుతున్నాయని, రానున్న రోజులలో ఆసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారే అవకాశాలు ఉన్నాయని, కావున విశ్రాంతి భవనం ముందు గ్రసరికి సరియైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే హమాలి సంఘం డైరెక్టర్లు చిట్టవేణి మోహన్, చిట్టవేణి శ్రీశైలం, దాగేటి రవి, పాలేటి వెంకటేష్, దాగేటి శ్రీనివాస్, బ్యాచ్ పెద్దమనుషులు రాజేశం, సంపత్, రాజ్ మార్, రాజు, రాజేందర్, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# అవసరమైతే దేశంకోసం ప్రతీ ఒక్కరం సైనికులమవుతాం

**-దేశసమగ్ర రక్షణకోసం ప్రధాని మోదీ సంకల్పం -పహల్గాం సంఘటన దేశ ఆత్మపై దాడి..**

**-140కోట్లమందిని ఒక్కటి చేసే తిరంగాయాత్ర-బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి..**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి,) మే 17:** సుందరకాశ్మీరంలోని పెహల్గాములో హిందువులపై ఉగ్రవాదులు జరిపిన దాడి భారత ఆత్మపై జరిగిన దాడిగా దేశప్రధాని నరేంద్రమోదీ అభివర్ణించడం ఆయనకు దేశప్రజలపై ఉన్న శ్రద్ధను తెలియపరుస్తోందని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల మాజీ ఎమ్మెల్యే తిరంగాయాత్ర జిల్లా కన్వీనరు కాశీపేట లింగయ్యతో కలిసి మాట్లాడుతూ, ఉగ్రవాదుల దాడి అనంతరం 140కోట్ల మంది భారతీయులు ఒక్కటై సైనికుల వెంట నిలవడటం గర్వంగా ఉందన్నారు. ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తూ ప్రజలప్రాణాలను తీయాలని చూస్తున్న శత్రుదేశం పాకిస్తానుకు మన సైనికులు తగిన గుణపాఠ చెప్పారని ప్రశంసించారు. మరోమారు దేశంవైపు కన్నెత్తి చూస్తే ప్రపంచపటం నుండి పాకిస్తాన్ మాయమైపోవడం ఖాయమన్నారు. అవసరమైతే దేశరక్షణకోసం ప్రతీ ఒక్కరు ఒక సైనికులమవుతాం అని ఆయన స్పష్టం చేశారు.



**23న పెద్దపల్లిలో తిరంగాయాత్ర..**దేశసమగ్ర రక్షణ భారతప్రధాని నరేంద్రమోదీ సంకల్పమని అందుకోసం అహర్ణిషలు ఆయన చేస్తున్న కృషి మరువలేనిదని గుజ్జుల పేర్కొన్నారు. పాకిస్తానుపై అఖండ విజయం సొంతం చేసుకున్న భారత సైనికుల వెంట ఉన్నమనే సంకేతాన్ని అందించేలా దేశవ్యాప్తంగా తిరంగాయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 23న పెద్దపల్లి జిల్లాకేంద్రంలో భారీ తిరంగాయాత్ర నిర్వహించనున్నట్లు వివరించారు. పార్టీలకు అతీతంగా, అన్ని సంఘాలు తిరంగాయాత్రలో పాలుపంచుకోని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తిరంగాయాత్ర కోకన్వీనరు వెళ్ళంపల్లి శ్రీనివాసరావు, నాయకులు ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, జంగ చక్రధర్ రెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్, కడారి అశోక్ రావు, శిలివేరు ఓదెలు, భూషనవేన శ్రీనివాస్ గౌడ్, శివంగారి సతీష్, చాతరాజు రమేష్, తూడి రవీందర్, బొంకూరి చిరంజీవి, ఎండి ఫహీం, కంకణాల జ్యోతిబసు, మిట్టపల్లి వెంకటేషం, మేరుగు రవీందర్, బండ కరుణాకర్, భూషనవేని వేణు గౌడ్, కొమ్ము తిరుపతి, యెల్లంకి రాజేందర్, జనార్ధన్ రెడ్డి, శనిగరం రమేష్, గర్రెపల్లి నార్యాణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల మే 17 ప్రజాజ్యోతి ప్రతినిధిః** కోరుట్ల పట్టణంలోని భీముని దుబ్బ ప్రాంతం లో ఈరోజు జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజలు కూడా సంపన్న వర్గాలతో సమానంగా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్రము లోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు ఈ కార్యక్రమంలో జవ్వాడి కృష్ణారావు వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్, ఆడెపు మధు నియోజకవర్గం యువజన



కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి,రిజ్జు, సైదుగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని

**స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలి**

**నెక్కొండ, మే 17:** నెక్కొండ మండలం గుండ్రపల్లి లోని ప్రధాన చెరువు కట్టపై ఉన్న దారి వాహనదారులకు శాపంగా మారింది. ఇరుకుగా ఉండటంతో పాటు, ప్రమాదకరమైన మూలమలుపులు ఉండటంతో ఇక్కడ తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ మార్గం గుండా ప్రయాణించే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గుండ్రపల్లి చెరువు కట్టపై ఉన్న దారి చాలా ఇరుకుగా ఉండటంతో రెండు వాహనాలు ఒకేసారి వెళ్లడానికి వీలు లేకుండా ఉంది. అంతేకాకుండా, దారి పొడవునా అనేక ఊహించని మలుపులు ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించడం కష్టంగా మారుతోంది. ఒకవైపు లోతైన చెరువు, మరోవైపు దిగువకు జారే ప్రదేశం ఉండటంతో చిన్నపాటి పొరపాటు జరిగినా ప్రమాదం తప్పేలా లేదు.గత కొద్ది కాలంగా ఈ ప్రాంతంలో చిన్న తరహా ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల ఒక ఆటో మరియు ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనగా పలువురికి గాయాలయ్యాయి అని స్థానికులు వెళుతున్నారు . రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేకపోవడం మరియు వర్షాల కారణంగా దారి మరింత జారుడుగా మారడంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది.ఈ సమస్యపై గ్రామస్తులు మరియు వాహనదారులు పలుమార్లు



అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దారిని కొంచెం వెడల్పు చేయాలని లేదా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.“ఈ దారి చాలా ప్రమాదకరంగా ఉంది. ప్రతిరోజు ఏదో ఒక భయంతో ప్రయాణించాల్సి వస్తోంది. స్థానిక ఎమ్మెల్యే సంబంధిత అధికారులు స్పందించి ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించి, గుండ్రపల్లి చెరువు కట్టపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు మరియు వాహనదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు. భవిష్యత్తులో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల మే 17 ప్రజాజ్యోతి ప్రతినిధిః** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వైద్య కళాశాల అతిథి గృహంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మంత్రిని ఘనంగా సన్మానించారు జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజాం,కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, సైదు గంగాధర్, తదితరులు ఉన్నారు.

# సన్న వడ్లకు బోనస్ ఎప్పుడు?

**కరీంనగర్** : యాసంగి ధాన్యం కొనుగోలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా సన్నరకాల బోనస్ ఇప్పటికీ ప్రభుత్వం చెల్లించలేదు. ఈ సీజన్‌లో కొనుగోలు చేసిన సన్న, దొడ్డు ధాన్యానికి చెందిన డబ్బుల్లో 83 శాతం ఇప్పటికే చెల్లించింది. సన్న ధాన్యంపై క్వింటాలుకు 500 రూపాయల చొప్పున ఇస్తానన్న బోనస్ సొమ్ము మాత్రం ఇప్పటికీ చెల్లించ లేదు. జిల్లాలో వరి కోతలు పూర్తికావస్తున్నాయి. ఇప్పటికే 86 గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను మూసేశారు. అయినా సన్నధాన్యం పండించిన రైతులకు మాత్రం చెల్లించాల్సిన 13.85 కోట్ల రూపాయలు ఇంకా బకాయిగానే ఉంచారు.

**27,695 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం కొనుగోలు**

జిల్లాలో ఈ సంవత్సరం 325 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా 40,696 మంది రైతులకు చెందిన 2,58,195 మెట్రిక్ టన్నుల వరిధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో 2,30,499 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం కాగా 27,695 మెట్రిక్ టన్నుల ధాన్యం సన్నరకానికి చెందినది ఉన్నది. ఈ సన్నరకం ధాన్యంపై ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయల చొప్పున ఒక మెట్రిక్ టన్ను ధాన్యంపై 5 వేల రూపాయలు బోనస్‌గా చెల్లించాల్సి ఉన్నది. జిల్లాలో కొనుగోలు చేసిన సన్నరకం ధాన్యానికి 13 కోట్ల 85 లక్షల రూపాయలు రైతులకు బోనస్‌గా చెల్లించాల్సి ఉన్నది. ఈ బోనస్ చెల్లించాలని ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలను తెలుపుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తూనే ఉన్నా అందుకు సంబంధించిన ఉత్తర్వులు మాత్రం ఇప్పటికి రాలేదు. జిల్లాలో కొనుగోలు చేసిన దొడ్డు, సన్నరకం ధాన్యం విలువ 599 కోట్ల రూపాయలు కాగా 83 శాతం సొమ్ము చెల్లించారు. 40,696 మంది రైతుల నుంచి 2,58,195 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, దీనికి 599 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించాల్సి ఉన్నది. ఇప్పటి వరకు 33,622 మంది రైతులకు సంబంధించిన 2,13,605 మెట్రిక్ టన్నుల ధాన్యానికిగాను 495 కోట్ల 57 లక్షల రూపాయలు చెల్లించారు. ఇప్పటికి 103 కోట్ల 43 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉన్నది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత ఆ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి ట్రక్ షీట్ జనరేట్ చేసి మిల్లర్లకు ధాన్యం పంపిస్తుంటారు. ధాన్యం పంపించిన వెంటనే మిల్లర్ వాటిని తీసుకుని తమకు ధాన్యం అందినట్లుగా అధికారులకు సమాచారం అందిస్తారు. ఆ వెనువెంటనే సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఆయా రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తుంది. ఈ ప్రక్రియ ఆలస్యంగా జరుగుతున్న కారణంగా రైతులకు చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది. జిల్లాలో ఈ నెల 17 వరకు 40,696 మంది రైతుల నుంచి 2,58,195 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనగా, 38,947 మంది రైతులకు చెందిన 2,47,162 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలు మాత్రమే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. అందులో 36,839 మంది రైతులకు సంబంధించిన ధాన్యానికి ట్రక్ షీట్ జనరేట్ కాగా 34,438 మంది రైతులకు సంబంధించిన ధాన్యం 2,18,765 మెట్రిక్ టన్నులు తమకు అందినట్లు మిల్లర్లు సివిల్ సప్లయిస్ శాఖకు సమాచారం అందించారు.

# రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు అందించాలి

**– పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము**

**జమ్మికుంట, మే17( ప్రజాజ్యోతి ):**
రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలని తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము అధికారులను కోరారు. జమ్మికుంటలో శనివారం ఆయన మాట్లాడుతూ ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో రాష్ట్రంలోనూ వర్షాలు ముందుగానే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేసిన సూచనలను ఆసరాగా చేసుకుని, రాష్ట్రంలో నకిలీ కంపెనీలు డబ్బు సంపాదన ధ్యేయంగా కల్తీ విత్తనాలు తయారు చేస్తూ సప్లై చేస్తున్నాయని అధికారులు వాటిని అడ్డుకట్ట వేసి రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలను అందించాలని కోరారు.. కల్తీ పత్తి విత్తనాలు రైతులు రైతులు పెట్టి దిగుబడి రాక రైతులు ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందన్నారు.. వికారాబాద్ జిల్లా కొండగల్ మండలం అంగడి రాయచూరులో శుక్రవారం సుమారు 40 లక్షల విలువైన 20 కింటాల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు సాధనం చేసుకున్నారు గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయశాఖ, పోలీస్, టాస్క్ ఫోర్స్, అధికారులు దాడులు నిర్వహించాలని కోరారు. రైతులకు నష్టం కలిగించే నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రయ విక్రయాలు చేసే వ్యాపారుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించారు.



# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను పారదర్శకంగా అమలు చేయాలి**

**తెలంగాణ ప్రజా ఫ్రంట్‌రాష్ట్ర కో కన్వీనర్ బి.రమాదేవి**

**పెద్దపల్లి లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2 వ మహాసభలు**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 17:**
కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను పారదర్శకంగా అమలు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్‌రాష్ట్ర కో కన్వీనర్ బి.రమాదేవి డిమాండ్ చేశారు. శనివారంపెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ప్రజా ఫ్రంట్, పెద్దపల్లి జిల్లా 2 వ మహాసభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య అధ్యక్షతన జరిగింది.సమన్వయ కర్తగా గాండ్ల మల్లేశం వ్యవహరించాడు. వక్తలుగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మంథని సంజీవ రావు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి లు మాట్లాడారు.తెలంగాణ ప్రజా ఫ్రంట్‌రాష్ట్ర కో కన్వీనర్ బి. రమాదేవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ సింగరేణి ఓపెన్ కాస్ట్ ల విధ్వంసానికి వ్యతిరేకం గా, ఇటుక బట్టీలలో ఒరిస్సా కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా దళితులపై, మైనారిటీ వర్గాల పై దాడులకు వ్యతిరేకంగా, రాజ్య హింస కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని అన్నారు. నాయకులు కామ్రేడ్ బెల్లి లలిత, మద్దిలేటి, నల్ల వసంత్, ఆకుల భూమన్న, గద్దర్ అమరత్వం తో ప్రజా ఉద్యమాలు ఉధృతంగా జరిగాయాన్ని అన్నారు.1947 లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణ కు రాలేదని సాయుధ పోరాటాల వల్లనే నైజం నుండి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారని,1969 లో 370 మంది ఉద్యమకారులు అమరత్వం చెందారని అన్నారు.
2004 లో శాంతి చర్చలు జరిగాయి. వరంగల్ ప్రణయ్ భాస్కర్ తెలంగాణ గురించి మాట్లాడితే చంద్రబాబు నోరు మూపించే ప్రయత్నాలు చేసాడు. తెలంగాణ గురుంచి మాట్లాడితే, ప్రజా కళా సమితి ద్వారా ప్రజా సమస్యలపై పాట పాడినందుకు బెల్లి లలిత క్కను 17 ముక్కలుగా నరికి చంపారని, గద్దర్ ను పోలీసు కాల్పులతో ఉద్యమం నుండి దూరం చేసే ప్రయత్నాలు ప్రభుత్వాలు చేశాయని అన్నారు. ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో జనసభ ఏర్పడిందని ఆ నాయకత్వాన్ని ప్రభుత్వం భయభ్రాంతులకు గురించేసిందని అన్నారు.హైదరాబాద్ ను ఫ్రీ జోన్ గా చేయాలనీ ప్రభుత్వం భావించినప్పుడు గద్దర్ పిలుపుతో ఐక్య కార్యాచరణ ఉస్మానియా విద్యార్థులు చలో అసెంబ్లీ పిలుపు తో తెలంగాణ ఏర్పాటు కు మార్గం సులభమైందని అన్నారు.ఈ క్రమంలో డిశంబర్ 10 నా తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజా స్వామిక తెలంగాణ నినాదం తో ఆవిర్భావించిందని ఆమె అన్నారు. కోదండరాం ఆధ్వర్యంలో జేఏసీ ఏర్పడ్డ ప్రజలు టీపీఎఫ్ వెనకనే ఉన్నారని ఆమె అన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో దళితులకు మూడు ఎకరాలు భూమి పంపిణీ చేయాలనీ, గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఓపెన్ కాస్ట్ లను రద్దు చేయాలనీ,రైతులు,కౌలు రైతులు,మహిళలు, విద్యార్థులు, అసంఘటీత కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తున్న క్రమంలో 22 ప్రజా సంఘాలతో పాటు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పై నిషేధం విధించిందని అన్నారు.ఈ సందర్భంగా సభలో కింద తీర్మాణాలను ప్రతిపాదించారు 1) కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను ఎత్తివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి, 2) తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేయాలి, 3) కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామం లో అన్యాక్రాంతం అయినా ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలి ,4) ఓపెన్ కాస్ట్ లని రద్దు చేసి ఉపరితల గనులను పునారుద్ధరించాలి, 5) పెద్దపల్లి జిల్లా లో శ్రమ దోపిడీకి గురవుతున్న ఇటుక బట్టి కార్మికులు ఎదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరించాలి.అవినీతి, అక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలని తీర్మానించారు. **జిల్లా మహాసభల సందర్భంగా జిల్లా కమిటీ ఎన్నిక**:అధ్యక్షులుగా గుమ్మడి కొమురయ్యప్రధాన కార్యదర్శి గా పులిపాక రవీందర్ఉపాధ్యక్షులుగా గాండ్ల మల్లేశం సభ్యులుగా రాజు, అంజన్న, సుధాకర్ లు అయ్యారు. ఈ మహాసభల కార్యక్రమం లోపౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి,రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి,విరసం కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్యదళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, ఎరుకల రాజన్న, జైపాల్ సింగ్, పీక కిరణ్, పుల్ల సుచరిత, శ్రీపతి రాజగోపాల్గూళ్ల రాజు, బత్తారి ఆంజనేయులు, పొన్నం రాజమల్లయ్య, సుధాకర్, సరేందర్, రామిళ్ల బాపు, గట్టన్న, జగన్,బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐ రామకృష్ణని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**జమ్మికుంట, మే17( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణ సీఐ సాధారణ బదిలీలో వరగంటి రవి బదిలీ కాగా అతని స్థానంలో నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన సిఐ రామకృష్ణ కి ఇల్లంతకుంట దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ దేశిని కోటి మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారపల్లి బిక్షపతి, దేశిని రాధ -సధానందం,ఎలగంతుల సరూప -శ్రీహరి, పిట్టల శ్వేత - రమేష్,పొనగంటి సారంగం,కుదాడి రాజయ్య, గుల్లి పూలమ్మ- మొగిలి, దిడ్డి రామ్మోహన్, రవికంటి రాజు తదితరులు పాల్గొని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# వరి కొనుగోలులను వేగవంతం చేయాలి

**బిజెపి పార్టీ జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు గూడెపు జనార్దన్ రెడ్డి**



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే **17**:హరి కొనుగోలు కేంద్రాల్లో గల ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేపట్టి రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీర్జంపేట్ మాజీ ఎంపిటిసి గూడెం జనార్దన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున సందర్శించారు కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు ఎండి రఫీ మండల ఉపాధ్యక్షులు జంగ కిరణ్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సల్పాల బాలకృష్ణ ఓర్పుల శ్రీనివాస్ నాయకులు ముల్కోజు వెంకటేశ్వర్లు మహేంద్ర చారి బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయం పై రైతులకు క్షేత్ర ప్రదర్శన



**ఇల్లందకుంట,మే17( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలం రాచపల్లి కి చెందిన పసునూటి మల్లయ్య అనే రైతు తన ఎకరం పొలంలో నవధాన్యాలను నాటి సేంద్రియ వ్యవసాయం చేస్తుండగా డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవక్రాతి ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బీసీఐ ప్రాజెక్ట్ అసిస్టెంట్ మేనేజర్ మల్లేష్ మరియు క్షేత్ర సహాయకుడు రావుల రాకేష్ మాట్లాడుతూరైతులుకంది,పెసర,మినుముల.గోధుమలు.బబ్బెర,మొక్కజొన్న, శనగ, ఉలువలు,రాగులు,గోదుమలు,జొన్నలు వంటి 9 రకాల పప్పుదినుసులు,కలిపి ఎకరాకు సుమారు 10కేజీలు చేనులో చల్లుకుని, పూత దశలో నేలలో కలియదున్నాలని అన్నారు. తద్వారా నేలలో నత్రజని స్థిరీకరణ జరుగుతుంది అని, నేలలో నత్రజని 5-6%,భాస్వరం6-8%, పోటాష్10% వరకు లభ్యమవుతాయని. బోరాను,జింక్ వంటి సూక్ష్మ పోషకాలు పెరుగుతాయని తెలిపారు.. నేలలో సేంద్రియ కర్బనం పెరుగుతుందని, రసాయన ఎరువుల వాడకం తగ్గించవచ్చని తెలిపారు.ఈ పద్ధతి పాటించడం వలన తన చేనులో వానపాములు కూడా వృద్ధి చెందాయని రైతు మల్లయ్య వివరించ్చారు.. దీంతో భూమి సారవంతంగా మరి రసాయన ఎరువు లేకుండా పంట ఎక్కువ దిగుబడి తీయచ్చని తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాచపల్లి, మల్లన్నపల్లి పరిసర గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.